RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

సంచిక : 307 | సంపుటి : 02 | గురువారం 25-9-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

### అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు

- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి
- ఎన్‌డిఏలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే

**పాట్నా, ,**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు

-మిగతా 2 లో



## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

- రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి



2 లో

## బుల్డోజర్ న్యాయంపై ఆదేశాలివ్వడం సంతృప్తినిచ్చింది

### సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్



**న్యూఢిల్లీ -**

బుల్డోజర్ న్యాయంపై ఆదేశాలివ్వడంతో తనకు ఎంతో సంతృప్తి కలిగిందని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ చెప్పారు. ఈ తీర్పు వెనుక మానవతావాద అంశం కూడా ఉందన్నారు.కుటుంబంలో ఒకరు నేరస్థుడైనంత మాత్రానికి ఆ కుటుంబంలోని అందరినీ వేధించరాదన్నారు. మంగళవారం జరిగిన సుప్రీంకోర్టు న్యాయవాదుల అకడమిక్ గ్రూప్ 269వ ఫ్రైడే గ్రూప్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా



**హైదరాబాద్,**

గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ

-మిగతా 2 లో

## బీజేపీ క్రమంగా బలపడుతోంది

- అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

2 లో





# భగ్గుమన్న లద్దాఖ్


### లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్

- ఉద్రిక్తంగా మారిన ఆందోళన
- పోలీస్ కాల్పుల్లో నలుగురు మృతి
- 30 మందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడి

**శ్రీనగర్**

లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ లేహ్ నగరంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. మరో 30 మందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే, పోలీసులు జరిపిన కాల్పుల్లోనే నలుగురు యువకులు మృతిచెందారని, గాయపడిన వారి సంఖ్య ఎక్కువ ఉందని

-మిగతా 2 లో



## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

- మిగతావేవీ అత్యవసరంగా పరిగణించం
- సుప్రీం కోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ**

అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు

-మిగతా 2 లో

# గ్రూప్ 1 మెయిన్స్ ర్యాంకర్లకు ఊరట

### పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే

- సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం
- అక్టోబర్ 16కు విచారణ వాయిదా



**హైదరాబాద్ ,**

గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను

-మిగతా 2 లో






## ఆర్టీసీలో ఏఐ వినియోగం

- మరింత వేగంగా సేవలకు నిర్ణయం
- ఏఐ వినియోగం కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు
- ఆర్టీసీ యాజమాన్యానికి మంత్రి పొన్నం అభినందన

**హైదరాబాద్, ,**

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ సేవలను మెరుగు పరుచుకునేందుకు ఆర్‌టిసి మరో గొప్ప అడుగు వేసింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు- సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశం. దేశంలోనే తొలిసారిగా ఏఐ వినియోగించిన ప్రజా రవాణా సంస్థగా తెలంగాణ ఆర్‌టిసి నిలిచింది. ఏఐ ప్రాజెక్టు అమలుకు హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ ఎల్‌ఎల్‌పి అనే సంస్థ ఆర్‌టిసికి తోడ్పాటు- అందిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను

-మిగతా 2 లో



## లష్కరే తోయిబా టెర్రరిస్ట్ అరెస్ట్..!

- పహల్గాం ఉగ్రవాదులకు ఆయుధాల సరఫరా..

**న్యూఢిల్లీ**

పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులకు సహకరించిన వ్యక్తి పోలీసులకు చిక్కాడు. కశ్మీర్‌కు చెందిన మొహమ్మద్ యూసుఫ్ కతారియాను బుధవారం జమ్ముకశ్మీర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కుల్గాం ప్రాంతానికి చెందిన ఇతడు పహల్గాం దాడికి పాల్పడిన ది రెసిస్టెంట్ ఫ్రంట్ ముష్కరులకు కతారియా ఆయుధాలు సమకూర్చాడు. ఇతడిని లష్కరే తోయిబా ఉగ్రవాదిగా గుర్తించారు పోలీసులు. దాదాపు ఐదు నెలలుగా టెర్రరిస్టులకు సాయం చేసిన వ్యక్తి కోసం వెతుకుతుకున్న పోలీసులు ఎట్టకేలకు కతారియాను పట్టుకున్నారు. అతడిని 14 రోజులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.కతారియా కాంట్రాక్ట్ ఉద్యోగం చేస్తున్నాడు. అంతేకాదు స్థానికంగా పిల్లలకు పాఠాలు కూడా చెబుతుంటాడు. కొన్ని నెలల క్రితమే అతడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఏర్పడ్డాయి. కుల్గాం అటవీ మార్గంలో టెర్రరిస్టు గ్రూప్‌ల కార్యకలాపాలకు కతారియా సహకరించాడు. అలానే పహల్గాంలోని

-మిగతా 2 లో

## బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

- ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం
- రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు
- దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, ,**

అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర

-మిగతా 2 లో



# భగ్గుమన్న లద్దాఖ్

ఆందోళనకారులు ఆరోపించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదాతోపాటు- ఆరో షెడ్యూల్ పొడిగింపు డిమాండ్ చేస్తూ స్థానికంగా కొంతకాలంగా స్థానికంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్ 10 నుంచి ఓ పదిహేను మంది ఆమరణ దీక్షకు దిగారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో సెప్టెంబర్ 23 సాయంత్రం వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో లద్దాఖ్ అపెక్స్ బాడీ యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే లేహ్ నగరంలో అనేక మంది వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. వీరిని చెదరగొట్టేందుకు వచ్చిన భద్రతా దళాలపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. స్థానిక భాజపా కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. ఒక్కసారిగా పరిస్థితులు హింసాత్మకంగా మారాయి. వీటిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు ఫైరింగ్ చేశారు. అనంతరం లేహ్ జిల్లాలో నిషేధాజ్ఞలు విధించారు. లేహ్‌లో చోటు-చేసుకున్న హింసపై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎలాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారన్నారు. ఇవే తాజా ఘటనలకు దారితీశాయన్న ఆయన.. పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ కు రాష్ట్ర హోదా కల్పించాలనే డిమాండ్‌తో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో పర్యావరణ ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్ 15 రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షను విరమించారు. రాష్ట్ర హోదా డిమాండ్ చేస్తూ లెహ్ నగరంలో పెద్ద ఎత్తున ఆందోళనకారులు బుధవారంనాడు రోడ్లపైకి వచ్చారు. పోలీసులతో ఘర్షణకు దిగడం, రాళ్లురువ్వడం, సీఆర్‌పీఎఫ్ వాహనంతో పాటు- బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టడం వంటి హింసాత్మక చర్యలకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఈ నేపథ్యంలో ఉద్యమం హింసాత్మక రూపు దాల్చడంతో తన నిరాహార దీక్షను విరమిస్తున్నట్టు- సోనం వాంగ్‌చుగ్ ప్రకటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేశారు.

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## గ్రూప్ 1 మెయిన్స్ ర్యాంకర్లకు ఊరట

8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## లష్కరే తోయిబా టెర్రరిస్ట్ అరెస్ట్..!

బైసరన్ లోయలో ఏప్రిల్ 22వ తేదీన.. మతం ఏంటీ? అని అడిగి మరీ 25 మంది హిందూ పర్యాటకులను చంపేసిన ఉగ్రవాదులకు కటారియానే అన్నీ సమకూర్చాడు. అందుకే.. అతడిని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.పహల్గాం దాడిలో పాల్గొన్న వాళ్లకు సామగ్రి సమకూర్చారని జూన్ నెలలో జాతీయ దర్యాప్తు సంస్థ ఇద్దరిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జూలైలో భారత సైనికులు చేపట్టిన 'ఆపరేషన్ మహదేవ్' లో ముగ్గురు లష్కరే ప్రధాన ఉగ్రవాదులు సులేమాన్ షా, అఫ్గన్, జిబ్రాన్‌లు హతమయ్యారు. ఈ ముగ్గురు పహల్గాం దాడిలో పాల్గొన్నారని కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో వెల్లడించారు.

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

# ఆర్టీసీలో ఏఐ వినియోగం

అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా ఆ సంస్థ సహకరిస్తోంది. సంస్థలో ఎఐ వినియోగం కోసం ఒక ప్రత్యేక టీంను యాజమాన్యం ఏర్పాటు-చేసింది. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి ఆ టీ-ంలో ప్రాధాన్యం ఇచ్చింది. ఎఐ వాడకంపై ఆ టీమ్‌కు హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ శిక్షణ ఇస్తోంది. ఎఐ ప్రాజెక్టులో భాగంగా మొదట 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఆరోగ్య పరిస్థితిని ఎఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో అంచనా వేస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా ఆరు డిపోల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం అన్ని డిపోల్లోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. త్వరలోనే ఎఐ ద్వారా ఆటోమెటిక్ షెడ్యూలింగ్‌ను సంస్థ ఎ÷-లాన్ చేస్తోంది. రోజు, తిథి, పండుగులు, వారాల్లో ఎఐ మెషిన్ లెర్నింగ్ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు- చేయనుంది. ఆర్‌టిసిలో ఎఐ ప్రాజెక్ట్ అమలు తీరు గురించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇటీ-వల రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఉన్నతాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్‌టిసి ఎండి, విసి సజ్జనార్, ఆర్‌టిసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆధునిక రవాణా అవసరాలకు అనుగుణంగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు- సంస్థను ఆర్థికంగా, సాంకేతికంగా బలోపేతం చేయడం కోసం 2021 నుంచే అమలు చేస్తున్న స్ట్రాటజిక్ డిప్లాయ్మెంట్ ప్లాన్ (ఎస్‌డిపి) కీలక పాత్ర పోషిస్తున్నదని ఆర్‌టిసి ఉన్నతాధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి నెలా ఎస్‌డిపి సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ, స్వల్పకాలిక - దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిరచుకుని, వాటి అమలులో సంస్థ చురు-కై-న చర్యలు తీసుకుంటు-న్నదని వివరించారు. తమ పనితీరు మెరుగుపరచుకోడానికి ఎఐని వినియోగించుకోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆర్‌టిసి ఉన్నతాధికారుల కృషిని అభినందించారు.ప్రపంచంలో ప్రస్తుతం ఎఐ ప్రభావితం చేయని రంగమే లేదని, రవాణా వ్యవస్థలో మార్పులను గుర్తించి ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఎఐని వినియోగించుకోవాలని భావించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ ఎఐ ప్రాజెక్ట్ అమలుకు సమష్టిగా పనిచేసి ఆర్‌టిసి మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని సూచించారు. సంస్థ అభివృద్ధిలో భాగస్వాములుగా పనిచేస్తూ 2021 నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఎస్‌డిపి అమలు, ఎఐ ప్రాజెక్ట్ రూపకల్పనలో విశేషంగా తోడ్పడిన హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ ఎల్‌ఎల్‌పికి చెందిన త్రినాధబాబు, సునీల్ రేగుళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. సంస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేసేందుకే ఎఐ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తెలిపారు. ఎఐ వినియోగం వల్ల సేవల్లో మరింత వేగం, కచ్చితత్వం, స్పష్టత ఉంటు-ందని ఆయన వివరించారు. ప్రయాణికుల అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి స్మార్ట్ షెడ్యూలింగ్ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా రవాణా రంగంలో సాంకేతికతను వినియోగించి దేశంలోనే తొలి మోడల్‌గా టిజిఎస్ ఆర్‌టిసి నిలవడం గర్వకారణమని అన్నారు.ఈ సమావేశంలో సంస్థ ఈడీలు మునిశేఖర్, ఖుష్రోషా ఖాన్, వెంకన్న, రాజశేఖర్, సిటిఎం శ్రీదేవి, సిపిఎం ఉషాదేవి, సిఈఐటి శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ- మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు- దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు- కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు-, 5,023 ఎంబీబీఎస్ సీట్లు- పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు- 1,18,190కి, పీజీ సీట్లు- 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు- కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు- భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు- ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది.

## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

**రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు**

**ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి**

**ఖమ్మం,**



ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మద్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉదృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు- బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు-ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యుమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మద్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది.

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్


ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు-, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు- మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా-టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు-ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు-ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు.

# బీజేపీ క్రమంగా బలపడుతోంది

**అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం**

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం**

**పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**



**హైదరాబాద్,**

తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులో 50% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

**జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తరువు కాపీని అందుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రతినిధులు ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్కు ధన్యవాదాలు తెలిపిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ**

**అక్షర వేదం ప్రతినిధి: పెద్దపల్లి సెప్టెంబర్ 24:**
పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50 శాతం రాయితీ కల్పించాలని TUWJ(IJU) జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెండు మాసాల క్రితం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం అందజేశారు. ఆమెరకు జిల్లా కలెక్టర్ బుధవారం జిల్లా విద్యా శాఖ ద్వారా ఇతరులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా శాఖ అధ్యక్షులు మల్లవఝుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ దాసు అశోక్, నిజనిర్ధారణ కమిటీ జిల్లా కన్వీనర్ పోతరాజు సమ్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, రవి కిరణ్ తదితరులు కలిసి ధన్యవాదాలు తెలిపారు.



అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వంశీ దయానంద్ మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలు 50% రాయితీ కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ తో పాటు, డీఈవో ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. ఈ విషయమై జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల యజమానులు, ట్రస్మా ప్రతినిధులు తమ పట్ల మానవత దృక్పథంతో సానుకూలంగా వ్యవహరించి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ కల్పించాలని కోరారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**అక్షర వేదం ప్రతినిధి: పెద్దపల్లి,సెప్టెంబర్ 24:**
సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సుల్తానాబాద్ పట్టణం మరియు మండలానికి చెందిన 96 మంది లబ్ధిదారులకు రూ.96 లక్షల 11 వేల 136 ల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు, మానేరు నుండి ఇసుక పంపిణీ సులభతరం, లారీలో ఇసుక తరలింపు నిలిపివేసి భూగర్భ జలాల పెంపుకు రైతులకు పరోక్ష సహాయం వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తహసిల్దార్ రాకేష్ , మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, పన్నాల రాములు, అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపద వచ్చినచో నేనున్నాను అంటూ ముందుకు వచ్చే సతీష్ కు అవార్డు రావడం హర్షనీయం

**-శ్రమకు తగ్గ ఫలితమే ఈ అవార్డు, ఎస్సై కొట్టే ప్రసాద్**

**అక్షర వేదం ప్రతినిధి.కమాన్ పూర్ సెప్టెంబర్ 24.**
హెల్పింగ్ హాండ్స్ సతీష్ కు శ్రమ కు తగ్గ ఫలితమే ఈ అవార్డు అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయనను తోటి మిత్రులు హెల్పింగ్ హాండ్ సభ్యులు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏదైనా ఆపద వచ్చినచో నేనున్నాను అంటూ ముందుకు వచ్చే సతీష్ కు అవార్డు రావడం హర్షనీయమని పేర్కొన్నారు. ఎవరికి ఆపద వచ్చినా తాను ముందుగా స్పందించి తమ హెల్పింగ్ హాండ్స్ లో ముందుగా తాను తన వంతుగా డబ్బులు వేసిన అనంతరం ప్రతి ఒక్కరికి సమాచారం ఇచ్చి వారిచే డబ్బులు జమ చేసి ఆపదలో ఉన్నవారికి అందజేయడం ఆపద్బాంధవుడు అని పేర్కొన్నారు. సతీష్ అలాగే రానున్న రోజుల్లో మరింత సేవలు చేయాలని వారు కొనియాడారు. ఇతనికి ఎన్ని అవార్డులు వచ్చినా ఇతని కష్టానికి అవార్డులు తక్కువే అని ఆయన పేర్కొన్నారు. అలాగే సామ్రాట్ రాజేష్ మరియు పెన్నును అందజేశారు. ఈ కార్యక్రమంలో నగునూరి నరసయ్య గౌడ్, గీసగోని శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ జాకీర్, డొంకెన విజయ్ నారగోని ప్రశాంత్ గౌడ్ సయ్యద్ నజీబ్,సాన సురేష్ కురుమ కల్వల సతీష్ ( తమ్ముడు) కీర్తి పూర్ణచందర్ ,నారగోని సరిత, ఎండి అజ్గర్, దయ్యాల రాజు, డి రమేష్, ఈరగోని సాయి, సీనియర్ జర్నలిస్టులు జబ్బర్ ఖాన్ ఆరేపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# తోకల సాయిరాం గారికి అభినందనలు...

**ప్రతాపగిరి శ్రీనివాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం**





**అక్షర వేదం/ హనుమకొండ**
తోకల శ్రీశైలం, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సంగారెడ్డి జిల్లా మరియు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల విభాగం ప్రచార కార్యదర్శి కుమారుడు అయిన మాస్టర్ తోకల సాయిరాం మేదరి పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) సంగారెడ్డి జిల్లా 2024 బ్యాచ్ ట్రైనింగ్ పూర్తి చేసి సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తు సైబర్ క్రైమ్స్ నందు శిక్షణ పొంది అతి తక్కువ సమయంలో ఎన్నో రకాల కేసులను చేధించిన సందర్భంగా తేదీ : 23-09-2025 నాడు పోలీస్ ఉన్నత అధికారి అయిన . పారితోష్ పంకజ్ (సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) సంగారెడ్డి జిల్లా చేతుల మీదుగా ప్రశంసా పత్రం తో పాటు రివార్డ్ కూడా తీసుకున్న సందర్భంగా హృదయపూర్వక అభినందనలు. వారు వారి యొక్క సర్వీస్ లో మరి ఇంకెన్నో అవార్డులు రివార్డ్స్ పొందాలని , వారు ఉన్నతమైన పదవులు మరెన్నో అలంకరించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాం.

# 12 ఏళ్ల సమస్యను ప్రజావాణితో చిన్నారెడ్డి ప్రత్యేక చోరవతో పరిష్కారం



**అక్షర వేదం /వనపర్తి :**
శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామానికి చెందిన గుంటి బాలక్రిష్ణ నివాస స్థల పట్టా కోసం 12సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన నివాసస్థల పట్టా ఇవ్వలేదు. గ్రామ నాయకులు ఎవరూ సహకరించలేదు. ప్రభుత్వ కార్యాలయల చుట్టూ తిరగడం తప్ప సమస్యను ప్రభుత్వ అధికారులు పరిష్కరించిన దాఖలాలు లేవు అని తెలిపారు . ఆఖరి ప్రయత్నం గా మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో ప్రజావాణి లో తన సమస్యను తెలుపగా ప్రజావాణి ఇంచార్జ్ , రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి ప్రత్యేక చొరవతో గుంటి బాలక్రిష్ణ నివాస స్థల పట్టా ఇవ్వడం జరిగింది.గుంటి బాలక్రిష్ణ తన 12 ఏళ్ల సమస్య పరిష్కారం అయినా సందర్భంగా గుంటి బాలక్రిష్ణ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ని శాలువాతో సన్మానించి ,కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

# మూడవరోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణ

**బోడుప్పల్ నిమిషాంబ దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు.**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: బోడుప్పల్,సెప్టెంబర్ 24,**
బుధవారం నాడు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పంచ ముఖాలతో ఉండే గాయత్రీ దేవి స్వరూపానికి ఎంతో విశిష్టత ఉంది. సకల మంత్రాలకు మూలమైన శక్తిగా వేదమాతగా ప్రసిద్ధి పొందిన అమ్మవారు దవళవర్ణాలతో గాయత్రీ దేవి దేదీప్య మానంగా దర్శనమిచ్చారు.పంచ ముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన దేవత గాయత్రీదేవి. శిరస్సు యందు బ్రహ్మ, హ్రుదయమందు విష్ణువు, శిఖ యందు రుద్రుడు నివసిస్తుండగా త్రికూర్త్యాంశంగా గాయత్రీ దేవి వెలుగొందుచున్న రూపాన్ని చూసి భక్తులు తరించారు. గాయత్రీ దేవిని దర్శించుకుంటే సకల మంత్ర సిద్ధి ఫలం పొందుతారని విశ్వాసం. గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం వలన ఆరోగ్యం, సకల మంత్రసిద్ధి, తేజస్సు, జ్ఞానం పొందుతామని భక్తుల ప్రగాఢ విశ్వాసం, గాయత్రీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు.

# జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం

**అక్షర వేదం:సెప్టెంబర్ 24,రామగిరి.**
మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం నిర్వహించిన రక్తదాన శిభిరానికి విశేష స్పందన లభించింది.రక్తదాన శిభిరాన్ని ముఖ్యఅతిధిగా హజరైన ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ప్రారంభించారు.స్వయంగా రక్తాన్ని దానం చేసి విద్యార్థుల్లో చైతన్యం నింపారు.ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ మాట్లాడుతూ.రక్తాన్ని దానం చేయడం వల్ల మరోక ప్రాణం నిలబడుతుందన్నారు. సామాజిక సేవలో భాగంగా విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో చురుకుగా పాల్గోనాలన్నారు.పెద్ద సంఖ్యలో విద్యార్థులు హజరై రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.క్యాంపులో 102 మంది విద్యార్థులు రక్తాన్ని దానం చేశారు.వీరికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్టిఫికెట్లు అందజేసింది.కార్యక్రమంలో వైస్ ప్రిన్స్ పాల్ ఎం. ఉదయ్ కుమార్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ కావేటి రాజగోపాల్ రెడ్డి,డిస్పెన్సర్ ఇంచార్జి బి.రమేష్,ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, వాలంటీర్లు పాల్గోన్నారు.





# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో హాకథాన్ బ్రౌజర్ ఆవిష్కరణ



**అక్షర వేదం:సెప్టెంబర్ 24,రామగిరి.**
సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్,కేంద్ర ప్రభుత్వ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు స్మార్ట్ ఇండియా హాకథాన్ నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అంతర్గతంగా హకథాన్ పోటీలు నిర్వహించి ఉత్తమంగా ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయి హకథాన్ కు వంపిస్తారు.దీనికి సంబందించిన బ్రోచర్ ను బుధవారం కళాశాల ప్రిన్స్ పాల్ బి. విష్ణువర్ధన్ ఆవిష్కరించారు.అంతర్గత హకథాన్ కార్యక్రమం సెప్టెంబర్ 25న కళాశాలలో జరుగుతుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్కుమార్, కోఆర్డినేటర్ ఆజ్మీర నరహరి, పరిపాలనాధికారి సుమన్ రెడ్డి,పిడి పింగిళి కృష్ణారెడ్డి ,ఆర్గనైజర్లు ఎన్ వంశీకృష్ణ,జి. సాయిదీక్షిత్,ఎన్ శివకృష్ణ, ఎం.రవికాంత్,స్టూడెంట్ కోఆర్డినేటర్లు జి.దేవేంద్రచారి, జి.రాజు,బి.సయిజన పాల్గోన్నారు.

# నవంబర్ 19 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ మండల రవీందర్**

**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్ -24:**
నవంబర్ 19, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని , టోఫెల్ జి.ఆర్.ఈ. జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు .

# జేఎన్టీయూ లో ముగిసిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు




**అక్షర వేదం:సెప్టెంబర్ 24,రామగిరి.**
గత రెండు రోజులుగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మేరా యువ భారత్,రామగిరి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు మండలాల బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి.గెలుపొందిన క్రీడాకారులకు కళాశాల ప్రిన్స్ పాల్ బి.విష్ణువర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు.గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు .వాలీబాల్,కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్,చెస్,400 మీటర్ల రన్నింగ్, షాట్పుట్ పోటీల్లో మంథని జేఎన్టియు కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లోను ఆదిపత్యం చెలాయించి బహుమతులు దక్కించుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్స్ పాల్ ఎం.ఉదయ్ కుమార్,మై భారత్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి మహేష్ కుమార్,పరిపాలనాధికారి సుమన్ రెడ్డి,ఫిజికల్ డైరక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి,జి సునీల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ విజయ్ పాల్,క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎం కు ఆత్మీయ సన్మానం



**అక్షర వేదం:సెప్టెంబర్ 24,రామగిరి.**
బుధవారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ వర్క్ షాప్స్,ఎనర్జీ మేనేజ్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ ఫిట్జరాల్డ్ జేసురత్నం ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు,ఏరియాలోని వివిధ గనులు,విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిఎం లుమాట్లాడుతూ ఫిట్జరాల్డ్ జేసురత్నం సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో,వివిధ గనులు,విభాగాలలో,వివిధ హెూదాలలో విధేయతతో,అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, ఒకె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకట రమణ,ప్రవీణ్ వి. ఫాటింగ్,విభాగాధిపతులు రాజారెడ్డి, బి.సుదర్శనం,ఐలయ్య,షబ్బీరుద్దీన్, రాజేశ్వరి,మేఘన,మనోజ్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే...

**- దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**అక్షర వేదం ప్రతినిధి: కమాన్ పూర్, సెప్టెంబర్ 24:**
దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

## టోల్గేట్ కమర్షియల్ బిల్డింగ్, నాసిరకం రహదారులు, ప్రభుత్వ భూములు అక్రమ ఇండ్ల నిర్మాణం, ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**- సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్**



**అక్షర వేదం/ కాటారం, సెప్టెంబర్ 24**
కాటారం సబ్ డివిజన్ అభివృద్ధి కోసం 500 కోట్ల నిధులు కేటాయించి మినీ స్టేడియం,డిజిటల్ లైబ్రరీ వంద పడకల ఆసుపత్రి ఎడ్యుకేషనల్ హబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం వ్యాపార పరిశ్రమలను ఏర్పాటు చేయాలని మరియు కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో మేడిపల్లిలో అనుమతి లేకుండా నిర్మించిన కమర్షియల్ బిల్డింగు, సబ్ డివిజన్ కేంద్రంలో ధనార్జనే ధ్యేయంగా ప్రజాధనాన్ని వృధా చేస్తూ ఈ మధ్యకాలంలో వేసిన నాసిరకం రోడ్లపై సమగ్ర విచారణ జరిపి కాంట్రాక్టర్ల లైసెన్సులు రద్దు చేయుటకై ప్రభుత్వ భూముల్లో అక్రమ ఇల్లు నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని ఆయన నిర్మాణం ఉన్నటువంటి ప్రభుత్వ భూములపై స్టేటస్ కో రిలీజ్ చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడే విధంగా నిర్లక్ష్య వైఖరిని వ్యవహరిస్తున్న అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకొని కాటారం సబ్ డివిజన్లోని సమస్యల్ని పరిష్కరించి ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు న్యాయం చేయాలని మంత్రికి విన్నవించినట్లు ఆయన తెలిపారు.

# ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**
**రామగిరి, మంథని మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్**





**అక్షర వేదం ప్రతినిధి: పెద్దపల్లి సెప్టెంబర్ 24:**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, జేబిఎస్ స్కూలు, జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూలు, గురుకుల పాఠశాల, రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ , బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని ఆసుపత్రి కు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్ లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఓపి సేవలను పెంచాలని, ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు.మంథని పట్టణ కేంద్రంలోని జెబిఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టైల్స్, అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. గురుకుల పాఠశాలలో డార్మటరీ మరమతు పనులు చేపట్టాలని , లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డి.ఎం.ఎఫ్.టి 9 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, మంథని ఏఈ పిఆర్ అనుదీప్, రామగిరి ఏఈ పిఆర్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లాభం కోసం వలస వచ్చే మార్వాడీ వంటి బడా వాణిజ్య వర్గాల పట్ల ఓ నీతి, పొట్ట చేత పట్టుకొని వచ్చే శ్రమ జీవుల పట్ల మరో నీతి

**ఆదివాసి హక్కుల పోరాట సంఘీభా వేదిక, యువైఎఫ్ఐ, తెలంగాణ ప్రజా ఫ్రంట్**



**అక్షర వేదం/ కాటారం, సెప్టెంబర్ 24**
కాటారంలో పత్రిక విలేకరుల సమావేశంలోని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక, యుఐఎఫ్ఐ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ సంఘాల నాయకులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ కార్మికుడు మొన్న మృతి చెందాడు. నష్ట పరిహారం కోసం నిన్న సోమవారం వలస కార్మికులు నిరసనకు దిగారు. అణచివేతకు పోలీస్ బలగాల్ని కంపెనీ దింపింది. సాటి మనిషిని కోల్పోయిన దుఃఖంలో తీవ్ర అభద్రతా మానసిక స్థితిలో పోలీసుల మీద అసంకల్పిత ధర్మాగ్రహ చర్యకు దారి తీసింది. ఆ చిన్న ప్రతీకార చర్య పెద్ద నేరమై పోయింది. దాన్ని భూతద్దంలో చూపించే కంపెనీ కుట్రకి బలాన్నిచ్చే విధంగా పోలీసుల మీద బీహార్ లేబర్ అరాచక దాడి శీర్షికలతో కొన్ని మాధ్యమాలు ప్రచారం చేయడం అన్యాయం. సాటి వలస కార్మికుడి మృతి పట్ల మానవతతో తల్లడిల్లి నష్ట పరిహారం కోరారు. నిరసనకు దిగారు. అణిచివేత కోసం పోలీసుల్ని దించడం నేరం. వారినే నేరస్తులుగా చిత్రించడం మరో ఘోరం. వాస్తవ కారణాలను తొక్కిపట్టి వలసజీవుల్ని దోషులుగా, నేరస్తులుగా చిత్రించే విధానం పరమ నేరపూరితమైనది. వీక్లీ ఆఫ్ లో మరణిస్తే బాధ్యత లేదనడం నేరం. కుటుంబాలను వదిలి కంపెనీ ప్రయోజనాలే సర్వస్వంగా భావించిన వలస కార్మికుల్ని కంపెనీ కాంట్రాక్టర్ల దళారీ వ్యవస్థ సాయంతో తెచ్చుకుంది. వారికి సాంఘిక జీవితం లేదు. ఫ్యాక్టరీ బయట గార్డియన్ బాధ్యత సైతం కంపెనీదే. కనీస చట్టబద్ధ సౌకర్యాలు లేని స్థితిలో వారి బాధ్యత కంపెనీలదే. కానీ వీక్లీ ఆఫ్ రోజు మృతి చెందితే కంపెనీ బాధ్యత లేదనడం ఘోరం.కన్న తల్లిదండ్రులు, కట్టుకున్న భార్యలు, కన్నబిడ్డలు, పుట్టిన నేల వదిలేసి కట్టుబట్టలతో సుదూర ప్రాంతాలు చేరి తక్కువ కూలితో ఎక్కువ శ్రమ చేసి అధిక లాభాలు చేకూర్చే వలసజీవుల్ని మనుషులుగా కాకుండా పశువులుగా భావించే ధనస్వామ్య వ్యవస్థ కడు అమానుషమైనది. ఈ చేదు నిజం మరోసారి రుజువైనది.నిస్సహాయ పరిస్థితుల్లో బ్రతికే వలస కార్మికుల సహనం శాశ్వత లక్షణం కాదు. అది ఏదో ఓ రోజు వికటిస్తుంది. మొదట అసంఘటిత రూపంలో ప్రారంభమై అసంకల్పిత ప్రతిఘటన రూపం తీసుకుంటుంది. అది క్రమంగా బాధాకరమైన చేదు అనుభవాల ద్వారా సంఘటిత రూపాన్ని తీసుకొని తీరుతుంది. ఇది చరిత్ర నేర్పిన పాఠం. ఇది అందుకు నిదర్శనం.రాష్ట్రం గాని రాష్ట్రం, ఊరు గాని ఊరు వచ్చి కంపెనీ ఇచ్చే కోళ్ల ఫారాల వంటి గదుల్లో దోమల కాటు, పాముల వేటు మధ్య భయంతో బ్రతికే వలస కార్మికుల విషాద గాధలు వర్ణనాతీతం.ఒదిగి ఉండడం తప్ప ప్రశ్నించడం తెలియని వారు సైతం పోలీసుల పై కన్నెర్ర చేయడం వ్యక్తిగత చర్య కాదు. సామాజిక చర్యగా భావించాలి.మనుషుల్లో పశుత్వాన్ని పెంచే పాడు రాజ్యంలో పశువులుగా మార్చబడ్డ రెండవ తరగతి పౌరుల మనస్సుల్లో మనుషులు బయటకు తొంగిచూసే ఉజ్వల సన్నివేశమిది. ఈ నూతన పరిణామానికి స్వాగతం పలుకుదాం.తమ సాటి మనిషి కోసం మనుషులుగా తిరగబడ్డ మానవ ధర్మానికి చేదు గుణపాఠం చెప్పడానికి నేడు రాజ్యం రంగంలోకి దిగుతుంది. వీడియోల ఆధారంగా పోలీసుల పై రాళ్లు విసిరిన వలస కార్మికుల కోసం వేటాడి, వెంటాడి లాకప్పులలో గుణపాఠం చెప్పే పనికి రాజ్యం పూనుకుంటుంది. వారి శరీరాలపై లాఠీలు విరిగే సమయంలో వారి హాహాకారాలు వినే వాళ్ళు అందుబాటులో ఆప్తులు వుండరు. అవి యూపీ, బీహార్, ఒడిస్సా, జార?ండ్ బంధువులకి వినబడవు. వాళ్ళ తరపున మాట్లాడే రాజకీయ నాయకులు ఎవరు వుంటారు? వారిని అక్రమ కేసుల్లో ఇరికిస్తే జామీన్లు ఇచ్చేదెవరు? ప్చ్! ఎంత విషాదం!!!ఈ నేలపై గ్రద్దల్లా వలస వచ్చే బడా వాణిజ్య, వడ్డీ వ్యాపార, పారిశ్రామిక ధనస్వామ్య కుబేర కుటుంబాలకు రాజ్యం గొడుగు పట్టి స్వాగతం పలుకుతుంది. మార్వాడీ కార్పొరేట్ల పై చర్చ జరిగే వేళ కొందరు రాజకీయ నేతలు వలస కార్మికుల్ని ఆడిపోసుకున్నారు. రోహింగ్యా ముద్ర వేసి, ఉగ్రవాద మూకలుగా చిత్రించే వరకూ వెళ్లారు. నిజానికి తక్కువ కూలి, ఎక్కువ పని గంటలతో అత్యధిక లాభాలు పొందే కోణాన్ని దాచి అసత్య ప్రచారం చేయడం దుర్మార్గం.
అమెరికా, యూరోప్, కెనడా, ఆస్ట్రేలియాల్లో మన వాళ్ళను రెండవ తరగతి పౌరులుగా భావిస్తే మనలో కోపం కట్టలు తెంచుకోవడం తెల్సిందే. మన దేశంలో పొరుగు రాష్ట్రాల వలస కార్మికుల పట్ల అలాంటి సామాజిక దురన్యాయం జరగకూడదని డిమాండ్ చేద్దాం. విదేశాల్లో అధిక జీతం పొందే హైటెక్ తెల్లచొక్కా ఉద్యోగులైనా, స్వదేశంలో నాసిరకం జీతం పొందే బ్లూ కాలర్ కార్మికులైనా మనుషులే! ఇలాంటి సమ భావంతో స్పందిద్దాం.ఈ నేల పై పారిశ్రామిక ధనుస్వామ్య వ్యవస్థ శ్రమజీవుల హత్యాకాండ సాగిస్తోంది. సిగాచీ కంపెనీ సమాధి స్థలిగా మారిన ఘోరం తెల్సిందే. ఈ వరస పారిశ్రామిక హత్యలలో తాజా దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ హత్య చేరింది. వీటి పట్ల కార్మిక సంఘాలే కాకుండా వివిధ పార్టీలు, సంస్థలు, ఐక్య గొంతుతో ఖండిద్దాం. ఈ కార్యక్రమంలో యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్. ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో కన్వీనర్ అయితే బాపు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, ఆదివాసి నాయకులు కాలినేని రాజమణి. పొలం ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు,

# నాణ్యత లేని ఆర్ అండ్ బి మెయిన్ రోడ్

**- సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్**




**అక్షర వేదం/ కాటారం, సెప్టెంబర్ 24**
కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో అధికారులు ఉన్నారా లేరా ఉంటే కళ్ళు మూసుకుని రా అర్థం కానటువంటి పరిస్థితి ఉందని కొద్ది నెలల క్రితం ధన్వాడ నుంచి కాటారం వరకు 40 కోట్ల రూపాయల నిధులతో సాంక్షన్ అయిన హైవే రోడ్డు నిర్మాణం జరిగి కొన్ని నెలలు గడవకముందే పూర్తిస్థాయిలో గుంతలు పడి నాసిరకంగా తయారైనటువంటి పరిస్థితి ఉందని సరైన నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్లు పాటించకపోవడం వల్ల రోడ్డు ఎంత దౌర్భాగ్యంగా తయారయిందని అయినా అధికారులు చోద్యం చూస్తూ మాకేమవుతుంది లే అన్నట్లుగా మేము ఏసీల్లో తిరుగుతున్నాము మాకేం బాధలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని కాంట్రాక్టర్ల లాభాల కోసమే కుమ్మక్కై నాసిరకం రోడ్లు నిర్మిస్తున్న ఎటువంటి పర్యవేక్షణ లేకుండా పూర్తిస్థాయి నిర్లక్ష్యం గురికావడానికి అధికారుల అండదండలు ఉన్నాయి అన్న సందేహాలు కలుగుతున్నాయని ప్రశ్నలను సంధించారు.అదేవిధంగా కాటారం రోజురోజుకి అభివృద్ధికి దగ్గరవుతుందా అభివృద్ధికి నోచుకోకుండా వెనుకకు నెట్టు వేయబడుతుందేమో అని ఇది రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి కేంద్రం కానీ రోడ్లు మాత్రం పూర్తిస్థాయి నాశనం అవుతున్న ఇప్పటివరకు అధికారులు కాంట్రాక్టర్ పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజాధనం కాంట్రాక్టర్ల చేతిలో కంకర పాలు అన్న చందంగా రోడ్లు తయారయ్యాయని ప్రజాప్రతినిధులు తెల్లారి లేస్తే అభివృద్ధి చేస్తున్న అన్న మాటలకు ఈ రోడ్లు ప్రత్యేక నిదర్శనమని తక్షణమే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్ల నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని వారి లైసెన్స్ రద్దుచేసి పూర్తిస్థాయి నిర్మాణం జరిగేటట్టుగా తక్షణ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో జర్నలిస్టులకు నోటీసుల జారీపై కలెక్టర్ తో చర్చించిన టియు డబ్ల్యూజే (ఐజేయు) ప్రతినిధులు

## నోటీసులకు వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదన్న జిల్లా కలెక్టర్



**అక్షరవేదం ప్రతినిధి: పెద్దపల్లి సెప్టెంబర్ 24,:**
జిల్లాలోని సుల్తానాబాద్, గోదావరిఖని, పాలకుర్తి, అంతర్గాం, ముత్తారం తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న వివిధ పత్రికల జర్నలిస్టులు వివిధ అంశాలపై రాసిన కథనాలపై గత నెల రోజులుగా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి జారీ చేస్తున్న నోటీసులపై టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లవరపు వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి గౌస్ బాషా, ఎథిక్స్ కమిటీ జిల్లా కన్వీనర్ పోతరాజు సమ్మయ్య, తదితరులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులకు వివిధ అంశాలపై రాసిన వార్తలపై డిపిఆర్ఓ ద్వారా నోటీసులు జారీ చేయడాన్ని దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టులకు డిపిఆర్ఓ ద్వారా వాళ్ళు రాసే వార్తలు, కథనాలపై నోటీసులు జారీ చేసే విధానం గతంలో ఎన్నడు లేదని, కానీ ప్రస్తుతం జారీ చేస్తున్న నోటీసుల వల్ల జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతింటున్నాయని కలెక్టర్ దృష్టికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రతినిధులు తీసుకువెళ్లారు. దీనిపై జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు. సమాచార లోపం వల్ల నోటీసులు పంపడం జరిగిందని, నోటీసులపై జర్నలిస్టులు ఎవరు వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ గారు స్పష్టం చేశారు. ఈ విషయంలో జర్నలిస్టులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. అలాగే ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. దసరా పండుగ తర్వాత జర్నలిస్టులతో సమావేశాన్ని నిర్వహించాలని కోరగా అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలత వ్యక్తం చేశారు.

# చెన్నూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం

**అక్షర వేదం, చెన్నూరు, సెప్టెంబర్ 24**
మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరంలో మొదటి విడత లోకంటి ఆపరేషన్ కోసం 51 మందిని రేకుర్తి ఆసుపత్రికి తరలింపు.రెండవ విడతలో 32 మందిని తరలించడం జరిగింది.51 మంది కంటి చూపుతో బాధపడుతున్న వారిని రేకుర్తి ఆస్పత్రికి పంపగా వారిలో 49 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరిగింది.వారిని బుధవారం రోజున కరీంనగర్ నుండి ఉచిత బస్ ద్వారా తీసుకు రావడం జరిగింది.కంటి ఆపరేషన్ చేపించుకున్న వారికి తగు జాగ్రత్తలు చెప్పి వారికి పండ్ల పంపిణీ చేసి వారిని వారి



స్వస్థతలకు పంపించడం జరిగింది. 32 మందిని కరీంనగర్ రేకుర్తి కంటి ఆపరేషన్ నిమిత్తం తరలించడం జరిగింది.డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో, చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు, సాయిరాం ఫంక్షన్ హాల్ వద్ద, ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం. ఏర్పాటులో 134 మంది పేరు నమోదు చేసుకొని బీపీ షుగర్ కంటి పరీక్షలు అనంతరం.
మొదటి విడతలో 51 మందిని రెండో విడతలు 32 మందిని ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలించినట్లు చెన్నూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ మోదుగుపురం వెంకటేశ్వర్లు, చెన్నూర్ లయన్స్ క్లబ్ కోశాధికారి నిమ్మల సాగర్ పాల్గొనడం జరిగింది.

# మళ్లీ గోదావరి నది వరదలు కు నీట మునిగిన మిర్చి పంట

**అక్షర వేదం, జైపూర్, సెప్టెంబర్ 24**




మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలో గోదావరి నది కి మళ్లీ వరద ఉధృతి పెరిగి మిర్చి పంటను వరద నీటితో ముంచినది. ఇంతకుముందు గోదావరి వచ్చి పత్తి పంట మునిగి నష్టపోయారు. మళ్లీ గోదావరి ఉగ్రరూపం పట్టింది. ఎలా బ్రతుకుడు ఏం చేయాలి అని ఆలోచనతోని రైతులు మిర్చి పంట వేస్తే మొదట గోదావరి వచ్చి ముంచిన పత్తి పంట నష్టం. ఇప్పుడు మిర్చి పంట పండితే నీటితో మళ్లీ ముంచిన గోదావరి నది వరదలు. అప్పు ఎలా కడదాం అని ఆలోచనతో రైతులు. మళ్లీ మిర్చి పంట వేసినందుకు గోదావరి వరద ఉధృతికి మిర్చి పంట లక్షలలో పంట నష్టం.వేలాల గ్రామం రైతుల గోస ప్రతి సంవత్సరం గోదావరి వరద ఉధృతికి నష్టపోతున్న రైతన్నలు. ప్రభుత్వం వీరిని ఆదుకోవాలి గోదావరి ముంపుకు గురవుతున్నటువంటి భూములకు ఎకరానికి 20 లక్షల కు భూమి కొనుగోలు చేసుకొని రైతన్నల ఆక్రందన అర్థం చేసుకొని వారికి పంట నష్టం ఇవ్వాలని రైతన్నలు వారి గోడు వెళ్ళబోసుకుంటున్నారు.

# టేకుమట్ల అంగన్వాడీ లో పోషణ మాసం కార్యక్రమం



**అక్షర వేదం, జైపూర్, సెప్టెంబర్ 24**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐ సి డి స్ సూపర్వైజర్ కవిత గర్భిణీ , బాలింతలు,పిల్లలు, కిషోర బాలికలతో పాటుగా ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి అని సూచించారు.తాజా పండ్లు,కూరగాయలు,పాలు తీసుకోవాలి అని,రక్త హీనత బారిన పడకుండా చూసుకోవాలి అని చెప్పడం జరిగింది.పిల్లలకు 6 నెలల వయసు వచ్చేవరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి. అని చెప్పడం జరిగింది.అలాగే పిల్లలకు బయట జంక్ ఫుడ్ ఇవ్వకూడదు. అని దాని వల్ల అనారోగ్య బారిన పడుతారు,ఒబెసిటీ వచ్చే అవకాశం ఉంటుంది. అని వివరించడం జరిగింది.. పిల్లలు వయసుకు తగిన ఎదగుదల ఉండేలా చూసుకోవాలి అని సూచించడం జరిగింది..పోషణ మాసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి ,అంగన్వాడి టీచర్స్ వరలక్ష్మి,సునీత,శ్రీవాణి, ఆయా పిల్లలు,గర్భిణీలు,బాలింతలు, తల్లి తండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఇందారం ఉపాధ్యాయుడికి సన్మానం




**అక్షర వేదం, జైపూర్, సెప్టెంబర్ 24**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన మన బతుకమ్మ అనే అంశంపై కవితా గానం చేసిన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం గ్రామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కవి గోపగాని రవీందర్ సత్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ బతుకమ్మ మీద ' బతుకు పూల జాతర' అంటూ రాసిన ఆయన కవిత అందరినీ ఆకట్టుకున్నది. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలా చారి, బీసీ కమిషన్ తొలి చైర్మన్ బి ఎస్ రాములు ఆయనను ఘనంగా సత్కరించారు. గతంలో రవీందర్ రాసిన పలు పుస్తకాలకు పురస్కారాలు అవార్డులను అందుకున్నారు.

# కుందారం ఆరోగ్య కేంద్రం లో స్వస్తి నారి శశక్త పరివార అభియాన్ క్యాంపు




**అక్షర వేదం, జైపూర్ సెప్టెంబర్ 24**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో "స్వస్తి నారి శశక్త పరివార అభియాన్ "( ఎస్ ఎన్ ఎస్ పి ఏ) ప్రోగ్రామ్ లో భాగంగా మంచిర్యాల జిల్లా గవర్నమెంట్ ఆస్పత్రి నుండి స్పెషలిస్ట్ డాక్టల క్యాంప్ నిర్వహించడం జరిగింది, అందులో భాగంగా కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనరల్ డాక్టర్,చర్మ సంబంధిత డాక్టర్, పిల్లల డాక్టర్, గైనకాలజిస్ట్ డాక్టర్, అలాగే మానసిక ఆరోగ్య నిపుణులు స్పెషల్ క్యాంప్ నిర్వహించారు, క్యాంప్ ఇంచార్జి గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రావ్య, వందన,రవి అలాగే ఇతర వైద్యులు, స్టాప్ నర్సు నాగమణి, సుభద్ర, పి హెచ ఎన్ జయమని, హెచ్ వి జ్యోతి, కుందారం ఏ ఎన్ ఎం సంధ్య, చెట్టుపెల్లి ఏఎన్ఎం పద్మ, వేలాల ఏఎన్ఎం రాణీ రమా ప్రియ, లు చెట్పల్లి, నర్సింగాపూర్, బెజ్జాల, కుందారం, కిష్టాపూర్, వేలాల, పౌనూర్, శివారం, ఆశా కార్యకర్తలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

**అక్షర వేదం:సెప్టెంబర్ 24, రామగిరి.**





మంథని నుండి బైక్ నెం(టిఎస్ 22 జి 0724) పై పెద్దపల్లి నుండి మంథనికి వెళు న్న పర్శ సాగర్ లద్నపూర్ వైన్స్ వద్ద రాజాపూర్ గ్రామానికి చెందిన కనుకుట్ల సునిత వయస్సు(48) చికెన్ సెంటర్ నుండి చికెన్ తీసుకోని వెళ్తుండగా రోడ్డు దాటే క్రమంలో అమెను బైక్ ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే దగ్గరలో ఉన్నా హాస్పిటల్ కి తరలించారు.ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు.స్థానికులు వెంటనే రామగిరి పోలీస్ వారికి సమాచారం అందించారు.వారు వచ్చి మద్యం మత్తులో ఉన్నా పర్శ సాగర్ పై కేసు నమోదు చేసి బైక్ ను స్టేషన్ కి తరలించి మెరుగైన వైద్యం కోసం ఇరవురిని హాస్పిటల్ కి తరలించారు.

# ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**అక్షర వేదం:సెప్టెంబర్ 24,రామగిరి.**
బుధవారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన భద్రపు శ్రీను,వెంకట స్వామి,సది తండ్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ,మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం వ్యక్త శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నూరులో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు




వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి (సన్నూరు) లోని స్వయంవ్యక్త శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో తేది:22/09/2025 సోమవారం నుండి 02/10/2025 గురువారం వరకు శ్రీమహాలక్ష్మీ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగనున్నాయి.

మొదటి రోజు:ఆదిలక్ష్మి అలంకారం 22/09/2025 సోమవారం (పసుపు వస్త్రం–కట్టే పొంగలిప్రసాదం)బీ

రెండో రోజు:ధనలక్ష్మి అలంకారం 23/09/2025 మంగళవారం లేతనీలం – రవ్వకేసరి

మూడోరోజు:ధాన్యలక్ష్మి అలంకారం 24/09/2025 బుధవారం గులాబి వస్త్రం,కదంబం ప్రసాదం,

నాలుగో రోజు :సంతానలక్ష్మి అలంకారం 25/09/2025 గురువారం ఆకుపచ్చవస్త్రం –చిత్రాన్నం ప్రసాదం.

ఐదో రోజు:సౌభాగ్య లక్ష్మి అలంకారం,26/09/2025 శుక్రవారం మెరూన్ రంగు వస్త్రం–పొంగలి ప్రసాదం.

ఆరోరోజు:ఐశ్వర్య లక్ష్మి అలంకారం.27/09/2025 శనివారం గోల్డ్ కలర్ వస్త్రం– వెను పొంగలి ప్రసాదం.

ఏడో రోజు:గజలక్ష్మి అలంకారం 28/09/2025 ఆదివారం గంధం రంగు వస్త్రం– క్షీరాన్నం ప్రసాదం.

ఎనిమిదో రోజు:సరస్వతి అలంకారం 29/09/2025 సోమవారం తెలుపు వస్త్రం– పులిహోర, కేసరి ప్రసాదం

తొమ్మిదో రోజు:వీరలక్ష్మి అలంకారం 30/09/2025 మంగళవారం ఎరుపు రంగు వస్త్రం– శాకాన్నం,కలుహోర ప్రసాదం

పదవరోజు:వైభవలక్ష్మి అలంకారం,01/10/2025 బుధవారం క్రీమ్ కలర్ వస్త్రం– పాయసం,లడ్డు ప్రసాదం

పదకొండవవ రోజు: విజయలక్ష్మి అలంకారం 02/10/2025 గురువారం గజవాహనంపై లక్ష్మీ అమ్మవారి దివ్యదర్శనం,కాషాయం రంగు వస్త్రం– పులిహోర ప్రసాదం.

ఈ రోజు వెంకటేశ్వర స్వామి వారి యొక్క జన్మదినోత్సవం (తిరునక్షత్ర మహోత్సవం) సందర్భంగా ఉదయం 3 గంటలకు స్వామివారికి అభిషేకం జరుగును.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని,అమ్మవారి కటాక్షాన్ని పొందగలరని ఆలయ అర్చకులు A.V.రమణాచార్య ఒక ప్రకటనలో తెలిపారు.

## పుట్టు చీర & పుట్టిన రోజు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి





**అక్షర వేదం/ వనపర్తి:** గోపాల్ పెట్ చెందిన కొంకలి టైలర్ వెంకటేష్ కూతురు పుట్టు చీర కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అదే గ్రామానికి చెందిన మాజీ టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మండ్ల వెంకటస్వామి మనుమరాలు పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గోపాల్ పెట్ చెందిన ఎర్ర నాగుల బాలస్వామి అనారోగ్యానికి గురైతే అతని నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు బి బాలరాజు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ కోఆప్షన్ ఎండి మతిన్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## పేద మధ్య తరగతి ప్రజలకు జీఎస్టీ ఊరట



**అక్షర వేదం,మంచిర్యాల్ జిల్లా, సెప్టెంబర్ 24.** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల తీసుకువచ్చిన నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు చేకూరే లబ్ధి పై బుధవారం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ముఖ్య అతిథిగా సమావేశంలో పాల్గొనారు. పాల్వాయి హరీష్ బాబు స్థానిక వెర హీరో టూ వీలర్ షో రూమ్ సందర్శించి అక్కడ జీఎస్టీ వల్ల తగిన వాహన ధరలను షో రూం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వాహనాలు కొనుగోలు చేయడానికి షో రూమ్ కు వచ్చిన కస్టమర్లను జీ యస్ టి లబ్ధి ని అడిగి తెలుసుకున్నారు. జీ యస్ టి తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తీసుకువచ్చిన నూతన జీ యస్ టి విధానం వల్ల అన్ని వర్గాల ప్రజలందరికీ ఆర్థికంగా మేలు జరుగుతుందని అన్నారు. గతంలో ఉన్న 5, 12,18,28 శాతం జీ యస్ టి శ్లాబులను తీసేసి కేవలం 5, 18 శ్లాబుల విధానం

## దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాతకు పూజలు



**అక్షర వేదం /మహాముత్తారం, సెప్టెంబర్24 :** మహాముత్తారం మండల కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భవాని యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం లింగమల్ల ఇంద్రజ-మల్లేష్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా భవాని యూత్ సభ్యులు అమ్మవారి వేషధారణ ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం మాజీ జెడ్పీటిసి సభ్యులు లింగమల్ల శారద-దుర్గయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య తిరుమల, లింగమల్ల రాజేశ్వరి రాజు మరియు భవాని యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యామనపల్లి అంగన్వాడి కేంద్రంలోపోషణ మాసోత్సవం



**అక్షర వేదం/ మహాముత్తారం, సెప్టెంబర్24** మహాముత్తారం మండలం యామనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి పాఠశాలలలో అంగన్వాడీ టీచర్లు పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు తీసుకునే ఆహారం మరియు జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. యామనపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు గర్భిణీలకు శ్రీమంతం చేశారు. ప్రతిరోజు విద్యార్థులను తల్లిదండ్రులు పాఠశాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రత్నం భద్రమ్మ, జాడి రాజేశ్వరి-1, కుమ్మరి భాగ్య, జాడి రాజేశ్వరి-2 మరియు అంగన్వాడి ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతో జోగులాంబ క్షేత్రానికి పూర్వవైభవం

**నవరాత్రి వేడుకల్లో జోగులాంబ క్షేత్రంలో ఎంపీ డీకే అరుణ దంపతుల ప్రత్యేక పూజలు**



**అక్షర వేదం /జోగులాంబ గద్వాల :** ఇప్పటికే ప్రసాద్ స్కీం కింద నిధులు మంజూరుకు ప్రతిపాదనలుఆలయ పరిసరాల అభివృద్ధికి సంబంధించి ఇప్పటికే పురావస్తుశాఖ అధికారులకు ప్రతిపాదనలు నవరాత్రి పూజల్లో జోగులాంబ అమ్మవారి సేవలో ఎంపీ డీకే.అరుణ దంపతులు బుధవారం ప్రముఖ 5వ శక్తి పీఠం అలంపూర్ జోగులాంబ క్షేత్రాన్ని సందర్శించిన మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణ, మాజీ ఎమ్మెల్యే భరత్ సింహారెడ్డి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాలబ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన ఆలయ ఈవో దీప్తి రెడ్డి, ఆలయ అధికారులు అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేసిన ఆలయ అర్చకులు, వేద పండితులు

ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా, సుఖశాంతులతో ఉండేలా దీవించాలని మొక్కులు

ఇప్పటికే కేంద్రప్రభుత్వం ద్వారా ప్రసాద్ స్కీం కింద నిధులు మంజూరు

అరుణ వినతులు జోగులాంబ టెంపుల్ దర్శనానికి వచ్చిన ఎంపీ అరుణమ్మకు ఆలయ ఆర్చకులు వశీ ఆధ్వర్యంలో ఎంపీ అరుణమ్మ కు వినతులు ఆలయ పరిసరాల గుండా నడిచే ఒక రైలుకు జోగులాంబ ఎక్స్ప్రెస్ పేరు పెట్టాలని

మరిన్ని ఎక్స్ ప్రెస్ రైళ్ళు ఏపీలా చూడాలని కోరిన జోగులాంబ ఆలయ అర్చకులు

రాష్ట్ర ప్రజలందరికి దసరా నవరాత్రి వేడుకల శుభాకాంక్షలు జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి- దేశ ప్రధాని నరేంద్ర మోడీ వారి పై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి- ఈ శక్తి పీఠం అభివృద్ధికి ఇప్పటికే కేంద్రం నిధులు మంజూరు చేసింది పనులు పెండింగ్ లో ఎందుకున్నాయి ఎందుకు నిధులు పెండింగ్ లో ఉన్నాయో టూరిజం, దేవాదాయ శాఖ అధికారులు దృష్టి సారించాలి - కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం నావంతు కృషి చేస్తా అని చెప్పారు.

# గ్రీన్ హైవే రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్న పుట్టపాక గ్రామస్థులు

**ప్రభుత్వ అధికార యంత్రాంగం పూర్తి స్థాయి పరిహారం చెల్లించకుండా దౌర్జన్యంతో పనులు ప్రారంభించడంతోగ్రామస్తుల ఆందోళన**



**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్ 24:** మంథని మండలం పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితులు పుట్టపాక దగ్గర నిర్మిస్తున్న గ్రీన్ హైవే నిర్మాణ పనులను అడ్డుకున్నారు.బుధవారం రోజున మంథని మండలం పుట్టపాక దగ్గర నిర్మిస్తున్న అంతర్జాతీయ రహదారులకు నాగ్ పూర్,విజయవాడ అంతర్జాతీయ రహదారులకు అనుసంధానం చేస్తూ గ్రీన్ హైవే నిర్మాణ పనులను చేపట్టడానికి వచ్చిన రోడ్డు నిర్మాణ అధికారులను, జెసిబిలను అడ్డుకొని భూ నిర్వాసితులు చేపట్టిన ఆందోళనతో పోలీస్ చర్యలతో ఉద్రిక్తంగా మారింది.మొత్తం 108 కి.మీ దూరం నిర్మించే జాతీయ రహదారి పనులను మూడు ప్యాకేజీల కింద విభజించారు.1వ ప్యాకేజీలో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రసూల్‌పల్లి నుంచి మంథని మండలం పుట్టపాక వరకు 31 కి.మీ దూరానికి రూ.873,2వ ప్యాకేజీ కింద పుట్టపాక నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంగిడిపల్లి వరకు 38 కిలోమీటర్ల దూరానికి రూ.881 కోట్లు,3వ ప్యాకేజీ కింద భూపాలపల్లి జిల్లా పంగిడిపల్లి నుంచి హనుమకొండ జిల్లా ఊరగొండ వరకు 39 కి.మీ దూరానికి రూ.851 కోట్లు కేటాయించారు.డివిజన్‌లో మొత్తం 204.46 హెక్టార్ల భూమిని సేకరించారు. ఇప్పటివరకు 164.49 హెక్టార్లకు పరిహారం చెల్లించగా,వివిధ కారణాలతో 19.73 హెక్టార్లు చెల్లింపులు జరగాల్సి ఉంది.1,519 మంది నిర్వాసితుల్లో 1,303 మందికి రూ.47.13 కోట్ల పరిహారం అందించారు.మరో 216 మందికి రూ.8.51 కోట్లు చెల్లించాలి.సాగులో ఉన్నవారి పేరిట రికార్డులో లేకపోవడం, సాదా బైనామాలు ఉండటం, వివాదాలు,కోర్టు కేసులతో పరిహారం చెల్లింపులో




జాప్యం చోటుచేసుకుంటుంది. భూ నిర్వాసితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పరిహారం చెల్లింపులో అన్యాయం జరిగిందంటూ రైతులు ఆర్బిట్రేషన్ కింద కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో పరిహారం మొత్తాన్ని పెంచారు. రూ.51.17 కోట్లు మంజూరు కాగా ఇప్పటివరకు రూ.46.12 కోట్లు చెల్లించగా ఇంకా రూ.5.04 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉంది. రికార్డులు సరిగ్గా లేని వారికి పరిహారం చెల్లించలేక పోతున్నామని అధికారులు వివరణ ఇస్తున్నారు..

# సింగరేణిలో ఎస్సీ లైజన్ ఆఫీసర్లను నియమించాలి..

**అక్టోబర్ 3న జీతంతో కూడిన దసరా సెలవు ప్రకటించాలని ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి యాజమాన్యాన్ని కోరారు.**



**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 24** రామగుండం రీజియన్ గోదావరిఖనిలో బుధవారం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి మాట్లాడుతూ... సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో అత్యంత ప్రధానమైన దసరా ఉత్సవాలను కార్మికులు ఆనందోత్సాహాల నడుమ జరుపుకుంటారు. కానీ ఈ సంవత్సరం అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున దసరా పండుగ రావడంతో కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సింగరేణి యాజమాన్యం సహృదయంతో అక్టోబర్ 2న కాకుండా అక్టోబర్ 3న సింగరేణి కార్మికులు దసరా వేడుకలు నిర్వహించుకునేందుకు కోల్ ఇండియాలో అమలవుతున్న విధంగా జీతంతో కూడిన సెలవు ప్రకటించాలని గంగారపు లింగమూర్తి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణిలో జరిగిన అంతర్గత బదిలీలలో బాగంగా మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, ఆర్జీ2 ఏరియాల ఎస్సి లైజన్ అధికారులు బదిలీలు అయ్యారు. వారి స్థానంలో నూతనంగా లైజన్ ఆఫీసర్లను నియమించాలని సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం కి వినతి పత్రం పంపించామని యాజమాన్యం వెంటనే ఆయా స్థానాలలో లైజన్ అధికారులను నియమించాలని కోరారు.

## తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ను సన్మానించిన జోర్రిగల శ్రీనివాస్





**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (అక్షర వేదం) :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుగా నియమితులయిన డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డిని బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాస్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు అల్లుడు కూతురు పిల్లి అఖిల్, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి




**అక్షర వేదం/మహాముత్తారం,సెప్టెంబర్24 :** మహాముత్తారం మండలం మీనాజీపేట గ్రామంలో ఇటీవల మరణించిన గంగినవేని పోచయ్య కుటుంబాన్ని మహాముత్తారం మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం 25 కేజీల రైస్ బ్యాగ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడెత్తుల రవి, కొండి రాజు, బండి రమేశ్, గంగినవేణి రమేశ్, గణేష్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాపు చూపు సజీవం..!

**- సదశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం అభినందించిన ఎంపీ వంశీ**

**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 24**
గోదావరిఖని కళ్యాణ్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామ విజయ్ కుమార్ తండ్రి కామ రాజలింగం(75) బుధవారం అకాల మరణం చెందడంతో, విషాదంలో కూడా కుటుంబ సభ్యులు మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని కార్నియాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. కాగా విజయ్ కుమార్ తండ్రి మరణించిన విషయం తెలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ స్పందించి, నేరుగా శ్మశాన వాటికకు వచ్చారు.



అక్కడే నివాళర్పించారు. విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను ఎంపీ ఓదార్చారు. తండ్రి మరణించిన దుఃఖంలో కూడా సమాజ హితం కోసం ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను ఎంపీ అభినందించారు. రాజలింగం కార్నియాలను దానం చేసిన భార్య సావిత్రి, కొడుకులు, కోడళ్ళు వేణుగోపాల్ – వసంత, అశోక్ – భాగ్యలక్ష్మి, కుమారులు విజయ్ కుమార్, రమేష్, కూతురు, అల్లుడు మాలతి – తిరుపతిని లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మెన్ పి.మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ కాటారం రమేష్, సీనియర్ జర్నలిస్టులు డి.మాధవరావు, డి.చంద్రశేఖర్, మిక్కిలినేని శ్రీనివాస్ తోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి తదితరులు అభినందించారు. ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# నాలుగవ రోజు నానాబియ్యం బతుకమ్మ సంబరాలలో పాల్గొని ఆడి పాడిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

అక్షర వేదం /డోర్నకల్ నియోజకవర్గం:–
బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజా లో జరిగిన బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి, శ్రీమతి సత్యవతి రాథోడ్ .నాలుగవ రోజు నానాబియ్యం బతుకమ్మ సంబరాలలో పాల్గొని ఆడి పాడిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడుతూ....లిరాష్ట్ర ప్రజలకు ముందుగా బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు.
రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ పండుగ నిర్వహించుకుంటున్నాం.రాష్ట్ర అవతరణ తరువాత మన పండుగలు ప్రపంచానికి పరిచయం అయ్యాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ



పండుగలైన బతుకమ్మ, బోనాలు లాంటి ప్రదర్శనలు ఎంతో ఫలితాన్ని ఇచ్చాయి.
ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో పాటు సెలవు దినంగా ప్రకటించారు.
గత ప్రభుత్వం లో బతుకమ్మ పండుగతో గ్రామీణ పేద మహిళలూ కొత్త చీరలు ధరించి బతుకమ్మ ఆడేలా బతుకమ్మ చీరలు అందజేయడం జరిగింది,కానీ ప్రస్తుత ప్రభుత్వం లో ఆ అదృష్టం అందని ద్రాక్షగా మిగిలి పోయింది అన్నారు సత్యవతి రాథోడ్.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు,తదితరులు పాల్గొన్నారు .

# సింగరేణి కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుంది..

**డి ఎం టి నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారో శ్వేత పత్రం విడుదల చేయాలి..**
**బొందల గడ్డగా చేస్తున్నారని ఆరోపించి అధికారంలోకి వచ్చిన రాజ్ ఠాకూర్ కు ఓసిపి ఫైవ్ ఆపే దమ్ముందా అని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.**



**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 24**
సింగరేణి కార్మికుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కార్మికులను కెసిఆర్ అమితంగా ప్రేమిస్తారని, సింగరేణి లాభాలలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా యాజమాన్యంతో మాట్లాడి, మెరుగైన లాభాల వాటా ప్రకటించారని ప్రస్తుతం అభివృద్ధి పేరా పక్కన పెట్టిన డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో పూర్తి వివరాలు వెల్లడించాలని, వాస్తవ లాభాలు ప్రకటించకుండా యాజమాన్యం, ప్రభుత్వం కుట్రపూరితంగా గని కార్మికుల శ్రమను దోచుకుంటుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడుతూ 24 సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించడంలో రాజకీయ కుట్ర కోణంతో కార్మిక అన్నల శ్రమను దోచుకున్నారని గత సంవత్సర లాభాలకు ఈ సంవత్సర లాభాల వాటాలకు వ్యత్యాసం ఉందని అన్నారు. సింగరేణిలోని 11డివిజన్లో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 మోసపూరిత హామీలతో ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రైతులను ప్రజలను సింగరేణి కార్మికుల శ్రమను కూడా దోచుకుంటున్నారని అన్నారు. కోల్బెల్ట్ ప్రాంతంలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కార్మికులు నిలదీయాలని చందర్ పిలుపునిచ్చారు. అలాగే రామగుండం ఎమ్మెల్యేగా గెలిచిన రాజ్ ఠాకూర్ ఎన్నికల ప్రచారంలో గోదావరిఖని బొందలగడ్డగా మారుస్తున్నారని ఆరోపించి, ప్రజలను మభ్యపెట్టి ఎమ్మెల్యేగా గెలిచాక ఓసిపి ఫైవ్ ను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. గత సంవత్సర లాభాల నుండి అభివృద్ధి కొరకు పక్కకు పెట్టిన 2వేల కోట్ల రూపాయలు ఎక్కడ ఖర్చు పెట్టారో ఎవరి జేబుల్లోకి వెళ్లాయో యాజమాన్యం, ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని చందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, మెతుకు దేవరాజ్, నీరటి శ్రీనివాస్, నారాయణ దాస్ మారుతి, ముద్ద సంధ్యారెడ్డి, కోడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు తాము అందిస్తున్న సేవలకు గుర్తింపుగా
# ఈ.. అవార్డు వచ్చినట్టు భావిస్తానని అన్నారు

**అక్షర వేదం/ మహబూబాబాద్ జిల్లా:–సెప్టెంబర్ 24.**
జీ తెలుగు అచీవర్స్ అవార్డ్స్ లో భాగంగా మన మహబూబాబాద్ కు చెందిన సిఆర్ఐ పంప్స్ డీలర్ ప్రకాశ్ ఎలక్ట్రికల్స్ అధినేత నాళ్ళ వీరన్న కి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా హైదరాబాద్ లో జరిగిన జీ తెలుగు అవార్డ్స్ కార్యక్రమం లో అందజేయడం జరిగింది..
ఈ..అవార్డ్ తనకు లభించడం ఆనందంగా ఉందని, మహబూబాబాద్ పట్టణం కేంద్రంగా ప్రకాష్ ఎలక్ట్రానిక్ వినియోగదారులసేవలో నాలుగు దశబ్దాలకు పైగా సేవలు అందిస్తున్నామని, వినియోగదారులకు తాము అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ.. అవార్డు వచ్చినట్టు భావిస్తానని అన్నారు . ఈ అవార్డు ప్రకటించిన జీ తెలుగు యాజమాన్యానికి, తమ వ్యాపారంలో సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని అన్నారు. మిత్రులకు, రైతులకు, మెకానిక్ సోదరులకు పేరు పేరు నా ప్రకాశ్ ఎలక్ట్రికల్స్ అధినేత నాళ్ళ వీరన్న ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తు లోనూ ఇదే రీతిన జిల్లా ప్రజలకు సేవలు అందిస్తామని వీరన్న తెలిపారు.ఈ..అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకాశ్




ఎలక్ట్రికల్స్ అధినేత నాళ్ళ వీరన్న ను ప్రత్యేకంగా అభినందించారు.

## కె.సి.ఆర్ పట్టుదల,దీక్ష,దక్షతలతో విద్యార్థులు ఉన్నత విద్యలో రాణిస్తున్నారు.

**మాజీ మంత్రి**



**అక్షర వేదం /వనపర్తి:**
పోటీ పరీక్షలలో అత్యున్నత ప్రతిభ విద్యార్థులు సాధించడానికి మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ వారి కృషి కారణమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల జీవన ప్రమాణాలు, ఆదాయ వనరులు ముందుచూపుతో కె.సి.ఆర్ పెంచడంతో తల్లిదండ్రులు ఆర్థిక వేసలుబాటు వల్ల తమ పిల్లలను ఉన్నత విద్యలవైపు ప్రోత్సహించడం హర్షదాయకం అని అన్నారు.తెలంగాణలో అనతికాలంలోనే ఎం.బి.బి.ఎస్, ఐఐటి ఇంజనీరింగ్ విద్యలలో ర్యాంకులు సాధించారని అన్నారు. బుధవారం పెద్దగూడెం గ్రామానికి చెందిన బురాన్ స్వామి కుమారుడు హుసేన్ ఎం.బి.బి.ఎస్ మరియు వనపర్తి పట్టణం 22వ వార్డుకు చెందిన చీర్ల కార్తీక్ సాగర్ , ఇటీవల విడుదలైన పీజీ సెట్ ఫలితాల్లో ఎమ్మెస్సీ ఫిజిక్స్ రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించి విజయం సాధించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారి నివాసంలో శాలువా తో సన్మానించి భవిష్యత్తులో ఉన్నత స్థాయి కి ఎదగాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్ మండల పార్టీ అధ్యక్షులు కేమాణిక్యం స్టార్ రహీం, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన ఎంపీ డీకే అరుణ దంపతులు



**అక్షర వేదం/ జోగులాంబ గద్వాల :**
గద్వాలలోని ఎస్ వి ఈవెంట్ హాల్ లో ప్రముఖ న్యాయవాది అడ్వకేట్ పూజారి శ్రీధర్ కుమార్తె వివాహ వేడుకలు ఈ పెళ్లి వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ డీకే.అరుణ మాజీ ఎమ్మెల్యే భరత్ సింహారెడ్డి జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధారెడ్డి తన కూతురి వివాహ వేడుకల్లో ఎంపీ అరుణ దంపతులు పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేసిన అడ్వకేట్ పూజారి శ్రీధర్, వారి బంధుమిత్రులు

## వివాహ నిశ్చతార్థ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి దంపతులు



**అక్షర వేదం /వనపర్తి :**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఓం కన్వెన్షన్ లో వనపర్తి వాస్తవ్యులు మాజీ కౌన్సిలర్ వసంత ఎర్రశ్రీను కుమారుడు ఇరిగేషన్ ఏ ఈ ఈ శివకుమార్ వాల్మీకి ఎంగేజ్మెంట్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వాసంతి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు నీల స్వామి, మాజీ కౌన్సిలర్ ఉంగుళం తిరుమల్, సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవిగా దర్శనం


**అక్షర వేదం రాయికల్ సెప్టెంబర్ 24**
రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నవదుర్గ సేవ సమితి వారి ఆధ్వర్యంలో దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఈ కార్యక్రమంలో ఈరోజు మూడవరోజు గాయత్రీ దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు నవదుర్గ సేవ సమితి సభ్యులు మరియు స్వాములు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ రూపురేఖలు మారనున్న పెబ్బేరు పట్టణం

### పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూరు

**అక్షర వేదం/ వనపర్తి :**
జీవో ఆర్ టీ నంబర్ 587 ప్రకారం నిధులను విడుదల ప్రభుత్వం
ఈ నిధుల మంజూరీకి సహకరించిన అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వారి కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణం రూపురేఖలు మారనున్నాయిపెబ్బేరు పట్టణంలోని సీసీ రోడ్ల బలోపేతండ్రైనేజీ వ్యవస్థపార్కుల నిర్మాణం మరియు బలోపేతంపట్టణంలోని కూడళ్ల అభివృద్ధి తో పాటు
పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిపరిచేందుకు మున్సిపల్ నిధులను నుంచి 15 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఈ నిధుల మంజూరీకి సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహా కి, జిల్లా మంత్రి, జూపల్లి కృష్ణారావు కి వాకిటి శ్రీహరి కి, పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవికి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.


MEGHA REDDY TUDI
Member of Legislative Assembly
Lr.No. 143/MLA-WNP/HYD/2025, Date: 23.07.2025
To
Dr. T.K. Sreedevi, IAS Garu,
Secretary to Government,
Municipal Administration Department &
Commissioner and Director of Municipal Administration (FAC)
Government of Telangana, Hyderabad.
Respected Madam,
With regards.
Yours sincerely
MEGHA REDDY TUDI
Member of Legislative Assembly

GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
O/o Commissioner &Director of Municipal Administration, AC Guards, Hyderabad.
ENDORSEMENT
Endt.No.821222/2025/B2, dated. 23-09-2025
A copy of G.O.Rt.No.587, Municipal Administration(Budget) Dept., Dated.18.09.2025 is herewith communicated for taking further necessary action in the matter.
Encl:- Copy of ref cited.
K PHALGUN KUMAR
JOINT DIRECTOR
To:
The Municipal Commissioner,Pebbair Municipality.
Copy to the District Collector, Wanaparthy District.

## పాత ధరలకే అమ్మితే ఈ నంబర్కి కాల్ 1915 చేయండి

అక్షర వేదం, మంచిర్యాల్, సెప్టెంబర్ 24
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సంస్కరణలతో సెప్టెంబర్ 22 నుంచి చాలా వస్తువుల ధరలు తగ్గాయి. అయితే, కొందరు వ్యాపారాలు పన్ను తగ్గింపు తర్వాత కూడా పాత ధరలకే అమ్మకాలు చేపడుతున్నారు. ఓల్డ్ స్టాక్ అంటూ కొందరు కహానీలు చెబుతున్నారు. దీంతో కొందరు వ్యాపారుల జేబుల్లోకి జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం వెళ్తుంది. మీరు కూడా ఇలాంటి అనుభవాలు ఎదురుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ '1915'కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి.




## ఆగని ఇసుక అక్రమ రవాణా




**అక్షర వేదం, చెన్నూరు, సెప్టెంబర్ 24**
మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని రాత్రివేళ పట్టుకున్న కోటపల్లి పోలీసులు.మంత్రి ఆదేశాలు భేఖాతరు చేస్తున్న కాంగ్రెస్ నేత, మైనింగ్ అధికారులు.కొల్లూరు మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డికి సంబందించిన లారీగా పోలీసుల గుర్తింపు.చెక్ పోస్టు ఏర్పాటుతో అక్రమాలకు చెక్ పెడుతున్న పోలీసులు.

## కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే



**అక్షర వేదం/ మహబూబ్ నగర్ :**
మహబూబ్ నగర్ కలెక్టరేట్ నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పలు అధికారులతో కలిసి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అనంతరం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ పూజా స్టోర్ ప్రారంభోత్సవంలో పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

# పాఠశాలల్లో మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్ 24:**
బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి,జేబిఎస్ స్కూలు,జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల,గురుకుల పాఠశాల,రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్,బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని ఆసుపత్రి కు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్ లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఓపి సేవలను పెంచాలని ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు. మంథని పట్టణ కేంద్రంలోని జెబిఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్,టాయిలెట్స్,కిచెన్ షెడ్ నిర్మాణ పనులు,బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్,టైల్స్ అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. గురుకుల పాఠశాలలో డార్మటరీ మరమతు పనులు చేపట్టాలని,లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు.



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డిఎంఎఫ్టి 9 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్,మంథని ఏఈ పిఆర్ అనుదీప్, రామగిరి ఏఈ పిఆర్ వరలక్ష్మి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# నర్సింహులపేట మండలం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన ఛైర్మన్ వేముల విజయపాల్ రెడ్డి కి ప్రమాణస్వీకారం.

**అక్షర వేదం /డోర్నకల్ నియోజకవర్గం, నర్సింహులపేట మండలం:- సెప్టెంబర్ 24.**
నరసింహులపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ సందర్భానికి ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, మంగళవాయిద్యాలు మరియు హారతుల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై, నూతన పాలకమండలి చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతులు – రోడ్లు, నీటి సదుపాయం, పార్కింగ్ స్థలాలు, వసతి గృహాల నిర్మాణం వంటి పనులకు ప్రభుత్వం సహకరిస్తుంది. ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల సమీకరణ, విరాళాల సేకరణ వంటి కార్యక్రమాలకు కూడా మేము తోడ్పడతాం" అని పేర్కొన్నారు.



కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, మండల అధ్యక్షుడు జినకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసోజ్ రాజశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దస్రు నాయక్, యువనేత ఓరుగంటి శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, స్థానిక నాయకులు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కొత్త చైర్మన్‌కు అభినందనలు తెలిపారు. వేదికపై ఆలయ అర్చకులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాలు వాయించగా, రంగురంగుల పూలతో అలంకరించిన దేవాలయ ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమం భక్తులకు ప్రసాద వితరణతో ముగిసింది.

# మహబూబాబాద్ జిల్లా జట్లు విజేతలుగా నిలవాలి...

### - కురవి వీరన్న ఆలయంలో జిల్లా జట్ల ప్రత్యేకపూజలు

**అక్షర వేదం మహబూబాబాద్ జిల్లా ,కురవి:- సెప్టెంబర్ 24.**
రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలలో మహబూబాబాద్ జిల్లా జట్లు విజేతలుగా నిలవాలని, మన జిల్లా క్రీడాకారులు రాష్ట్రజట్టులో మంచి స్థానాలను సాదించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా బాలుర, బాలికల కబడ్డీ సబ్ జూనియర్ జట్ల కోచింగ్ క్యాంప్ కురవిలో ముగిసింది. ఈ.. సందర్భంగా కురవిలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామివారి ఆలయంలో బుదవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా జట్లు మంచి ఫలితాలు సాధించాలని అర్చకులు ఆశీస్సులు అందజేసారు. అనంతరం టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... మట్టిలో మాణిక్యాలను వెలికితీసినట్లుగా, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికితీసి, మెరుగైన శిక్షణను అందించి, రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకువెళు తున్న మహబూబాబాద్ జిల్లా కబడ్డి అసోసియేషన్ ను ప్రత్యేకంగా అభినందించారు. మీ..కృషి ఫలితంగా అనేకమందికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, శ్రమను, ఆర్థిక భారాన్ని లెక్కచేయకుండా కబడ్డీ అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రతిఒక్కరూ అభినందించి తీరాల్సిందే అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి క్రీడాకార్యక్రమాలు కురవి మండలకేంద్రం వేదిక కావాలని కోరారు. రాష్ట్రస్థాయి జట్టులో మన జిల్లా క్రీడాకారులు స్థానం సంపాదించాలని, వారిని ఘనంగా సన్మానించుకుందా మని శ్రీనివాస్ అన్నారు. రెండు జట్ల నుంచి 28 మంది బాల, బాలికలు నిజామాబాద్ జిల్లా మక్తల్ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలకు కురవి వీరన్న ఆశీస్సులు తీసుకుని బయలుదేరారు. ఈ.. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సంద వీరన్న, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు గుమ్మళ్ళ సురేందర్, మేక దామోదర్ రెడ్డి, కోచ్ లు నూకల అన్వేష్, అఖిల్, వ్యాయామ ఉపాధ్యాయులు చాంప్లానాయక్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 26, 27న ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్ -24:**
సెప్టెంబర్ 26, 27 తేదీలలో గ్రామపంచాయతీ ఎన్నికలకు నియమించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 26 న ఉదయం 10 గంటలకు ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు, ఎలిగేడు జూలపల్లి ధర్మారం మండలాలు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు, శ్రీరాంపూర్ , పెద్దపల్లి మండలాలు కాకతీయ కళ్యాణ మండపం ఎన్టిపిసి నందు, పాలకుర్తి అంతర్గాం,రామగుండం మండలాలకు చెందిన ఎన్నికల అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు .సెప్టెంబర్ 27న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ నందు ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు, జేఎన్టీయూ మంథని నందు కమాన్ పూర్, రామగిరి, ముత్తారం మంథని మండలాల కు చెందిన ఎన్నికల అధికారులకు. శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ప్రొసైడింగ్ అధికారుల ఆర్డర్ లు సంబంధిత ఎంపీడీవోలకు పంపించడం జరిగిందనీ, ఎంపీడీవోలు వారికి ఆర్డర్ కాపీలు సర్వ్ చేసి ట్రైనింగ్ కు హాజరయ్యేటట్లు చూడవలసినదిగా తెలుపనైనది.




## రామగిరి మండలం లో పర్యటించిన కలెక్టర్



**అక్షర వేదం సెప్టెంబర్ 24 రామగిరి**
రామగిరి మండలంలో బుధవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యటించారు. రత్నాపూర్ గ్రామంలోని అప్పారి ప్రైమరీస్కూల్ లో డిఎంఎఫ్.టి నిధులు రూ. 9 లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులను ప్రారంభించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. బేగంపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన నిందితుల రిమాండ్

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: సెప్టెంబర్ 24,**
నారపల్లి లో ర్యాగింగ్ భూతానికి సాయితేజ అనే విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన కేసులో నిందితులు శివకుమార్ యాదవ్, గంగినేని ప్రశాంత్, బుర్ర రోహిత్, చిదారి మురళీధర్, వడ్డం సాయిప్రసాద్లను అరెస్టు చేసి మంగళవారం రి మాండ్కు తరలించారు. మిగతా నేరస్తుల బుధవారం నాడు ఇస్మాయిల్, మణి వర్మ, పైసల్, రిమాండ్ కు తరలించారు. ఒక విద్యార్థి కోసం ప్రత్యే క బృందాల ద్వారా గాలిస్తున్నామని సీఐ గోవింద్ రెడ్డి తెలిపారు.